క్లుప్తంగా

జగ్గునాయుడుకు సన్మానం



జగ్గునాయుడును శాలువాతో సత్కరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అధ్యక్షతను నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా జగ్గునాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను సన్మానించారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వర రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో గడప గడపకు

మారేడుమిల్లి : మండలంలోని డి.వి.కోట, తాడేపల్లి పంచాయతీల పరిధిలో మంగళవారం ఉదయం పది గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యానారయణ రెడ్డి సోమవారం తెలిపారు. కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

కార్మికుల సమ్మె నోటీసు

చింతూరు: బకాయి చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జీసీసీ కార్మికులు సోమవారం సమ్మె నోటీసు ఇచ్చారు. జీసీసీ గోడౌనులో పనిచేస్తున్న కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. ఈ మేరకు గోడౌను ఇన్‌చార్జి వసంతరావుకు సమ్మె నోటీసు అందించారు.

ఇంద్రనగర్‌లో వైద్య పరీక్షలు



ఇంద్రనగర్‌లో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గూడెంకొత్తవీధి: మండలంలోని రింతాడ సచివాలయం-1 పరిధిలో ఇంద్రనగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను సోమవారం నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, సుగర్ తదితర పరీక్షలు చేసి, ఆరోగ్య భద్రతను వివరించారు. రింతాడలో ఈ నెల 13న జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి సంబంధించిన టోకెన్లను అందజేశారు. ఏఎన్ఎం కుమారి పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు కార్డులు



మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్

అరకులోయ రూరల్: ఆదివాసీ కళాకారులను ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తామని ప్రకటించడం హర్షణీయమని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్ తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆదివాసీ కళాకారులకు గుర్తింపు కార్డుల కోసం పోరాటాలు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. నాయకులు బుజ్జిబాబు, మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పట్టాలు



అందుకున్న పట్టాలు చూపిస్తున్న లబ్ధిదారులు

అరకులోయరూరల్: మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ లింబగూడలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రీ సర్వే పట్టాలను సర్పంచ్ చిన్నబాబు, వీఆర్వో అమలు, సాయిబాబా తదితరులు 23 రైతులకు అందజేశారు. వారు మాట్లాడుతూ అర్హులందరికీ పట్టాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వైస్ సర్పంచ్ ఆశాలత, సచివాలయం కన్వీనర్ రాధ, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

మంగరాజు సేవలు మరువలేనివి

ఎటపాక: సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దివంగత నేత కందుకూరి మంగరాజు ఆశయాలు సాధించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ అన్నారు. మంగరాజు జయంతి సందర్భంగా సోమవారం గన్నవరంలో ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ రాజా, నాయకులు నాగరాజు, మత్స్యరాజు, రామయ్యలు, వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.



పాడేరులో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి, అధ్యాపకులు



హుకుంపేటలో గాంధీ విగ్రహానికి పూలమాలవేస్తున్న ప్రిన్సిపాల్ సింహాచలంనాయుడు తదితరులు



జి.మాడుగులలో బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



శివలింగపురంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

మహాత్ముని మార్గం ఆచరణీయం

- ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



అనంతగిరిలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శెట్టినీలవేణి, తదితరులు



చింతపల్లిలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జడ్పీటీసీ బాలయ్య, నేతలు



రంపచోడవరంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ బొజ్జయ్య



గాంధీజీ వేషధారణలో కొరమగొంది ఎంపీపీ స్కూల్ విద్యార్థి వరణ్‌తేజ్



అడ్డతీగలలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఐ రాంబాబు తదితరులు

సాక్షి, పాడేరు: జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రిల జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్, ఐటీడీఏలోని మహాత్మగాంధి, లాల్ బహదూర్‌శాస్త్రీ చిత్రపటాలకు జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్, పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పలువురు మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయులు జాతిపిత అని కొనియాడారు. గాంధీజీ నడిచిన బాటలో నడవాలని, మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి కృషి చేయాలని కోరారు. మహాత్ముని మార్గం ఆచరణీయమన్నారు. వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాడేరులో కలెక్టరేట్, ఐటీడీఏలో జరిగిన కార్యక్రమంలో డీఆర్వో అంబేద్కర్, ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వరరావు, ఏవో హేమలత, కళాశాలల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిట్టిబ్బాయి, రమాదేవి, సుజాత, మెయిన్‌రోడ్డులో జరిగిన కార్యక్రమంలో వర్తకలు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రం, శివలింగపురంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, ఎంపీటీసీ మితుల, సర్పంచ్‌లు అప్పారావు, సన్యాసిరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ సూర్యనారాయణ, ఎంపీడీవో కుమార్, ఏవో లక్ష్మీనారాయణ, గంగులు, నగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని జరిగిన కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, ఎంపీపీ ఉషారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, వైస్ ఎంపీపీలు రామన్న, లలిత, సుమాంజలి, నాయకులు రంజిత్‌కుమార్, సంపత్‌కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, ఎంపీటీసీలు వరహాలమ్మ, సర్పంచ్ వెంకటరావు, వైస్ సర్పంచ్ జగ్గునాయుడు, నాయకులు శాంతి, శ్రీరాములు, సింహాచలం, కృష్ణారావు, నాగేశ్వరరావు, మహాదేవ్, లీలారాణి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, ప్రిన్సిపాల్ కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్డీ అశోక్, ఏపీవో లింగమూర్తి, సర్పంచ్ వెంకటపూర్ణిమ, నాయకుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని వేడుకలో ఎంపీపీ వరహాలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, ఎంపీడీవో పూర్ణయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సురేష్‌కుమార్, నేతలు త్రినాథరావు, సాంబశివరావు, రామ్మూర్తి, అబ్దుల్లా, కోటేశ్వరరావు, భాస్కరరావు, రాధాకృష్ణ, గోవింద్, సూర్యనారాయణ, అప్పారావు, సింహాచలం, తమన్న తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు విజయకుమారి, సన్యాసిదొర, చిన్నారావు, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, కొండబాబు, రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, నాయకులు చిట్టిబాబు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పుష్పలత, డీటీ రాజ్‌కుమార్, వీఆర్‌వో కృష్ణరావు, మండల పార్టీ అధ్యక్షుడు రవి, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్‌మీరా, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: చిట్టింపాడులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నూకాలమ్మ, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, ఈవోపీఆర్డీ పాపారావు, నాయకుడు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు లక్ష్మీ, వంశీ, సర్పంచ్ బొజ్జయ్య, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, ఖజావల్లీ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మి, ఏపీవో శ్రీనివాసరావు, ఈఈ డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఆదివాసీ సంఘం నాయకుడు సిద్దూ, హెచ్‌ఎంలు నాగేశ్వరరావు, ఉమా మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకల్లో సర్పంచ్‌లు దుర్గాలక్ష్మి, రాజులు, కార్యదర్శులు శిరిష, సుష్మ, హెచ్‌వి లక్ష్మీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, సర్పంచ్ కాంతం, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, ఏపీవో సురేష్‌కుమార్, జేఈ శ్రీనివాస్, వీఓఏలు పద్మ, ఉమామహేశ్వరి, ఎస్ఐ రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని జరిగిన వేడుకలో సర్పంచ్ కన్నారావు, కార్యదర్శి ప్రసాదరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమాణిక్యం, అధ్యాపకులు పద్మ, అప్పనమ్మ, ఏడుకొండలు, శకుంతల, శైలజ, శ్రీదేవి, సాయికుమార్ పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవేణి, వైస్ ఎంపీపీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని జరిగిన వేడుకలో కేజీబీవీ ఎస్‌వో లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో సర్పంచ్ హేమంత్, వైస్ ఎంపీపీ సాంబశివరావు, కో-ఆప్షన్ సభ్యుడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన వేడుకల్లో కన్వీనర్ సత్తిబాబు, ఉప సర్పంచ్ రాము, జేఏసీ మండల ఇన్‌చార్జి సత్యానారాయణ, ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు బాలు, నాయకులు శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ రాంబాబు, సాయి, నాగు, రాజారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో సర్పంచ్ సీత, ఉప సర్పంచ్ సుజాత, నాయకులు రమాదేవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాడేరులోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వ్యాపారులు



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ



హుకుంపేటలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు



జికే వీధిలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కుమారి తదితరులు



కొయ్యూరులో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ నూకాలమ్మ



తోటపల్లిలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



జద్దంగిలో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



చింతూరులో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ కన్నారావు



చినరమణయ్యపేటలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సత్యవేణి తదితరులు



మారేడుమిల్లిలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారులు



కూనవరంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ హేమంత్



వీఆర్ పురంలోని బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నేతలు



మోతుగూడెంలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ సీత తదితరులు



పెదబయలులో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వర్తక సంఘం నేతలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బాలారంలో బస్‌షెల్టర్ శంకుస్థాపనలో భాగంగా పూజలు చేస్తున్న నేతలు, స్థానికులు



కిర్రాబులో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి

కొయ్యూరు: మండలంలోని బాలారంలో అరకు ఎంపీ నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న బస్ షెల్టర్ పనులకు నేను సైతం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, స్థానికుడు రమణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గ్రామాల అభివృద్ధికి అరకు ఎంపీ గొడ్డేటి మాధవి విశేష కృషి చేస్తున్నారన్నారు. రాంబాబు, అప్పారావు, లక్ష్మణరావు, గంగయమ్మ, లక్ష్మి, నీలావతి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని కిర్రాబు గ్రామంలో రూ.4.8లక్షల చేపట్టినున్న రోడ్డు పనులకు ఎంపీపీ గోము వెంకటలక్ష్మి సోమవారం భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పర్యటించినపుడు రోడ్డు కోసం స్థానికులు విన్నవించగా, ఆమె స్పందించి నిధులు మంజూరు చేయించినట్టు చెప్పారు. బొడ్లగొంది, తాళ్లపాలెంలలో రోడ్ల నిర్మాణాలతో పాటు గంగాలమ్మ ఆలయం వద్ద విద్యుత్ స్తంభాల ఏర్పాటు, కిర్రాబు కాలనీలో మినీ వాటర్ ట్యాంకు ఏర్పాటుచేయనున్నట్టు తెలిపారు. కిర్రాబులోని రెండు ఆలయాలకు ఎల్‌ఈడీ లైట్లను ఎంపీపీ వెంకటలక్ష్మి బహూకరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు, కన్వీనర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బోయపాడు గ్రామ శివారులోని మామిడిచెట్టు చేనుముఖాం ప్రాంతంలో బోరు ఏర్పాటు పనులను నాయకులు, అధికారులు తదితరులు ప్రారంభించారు.

నేడు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

జి.మాడుగుల: జిల్లాలోని జి.మాడుగుల, గంగవరం, రాజవొమ్మంగి, కూనవరం ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధికారులుత తెలిపారు. జి.మాడుగుల మండలంలోని కె.కోడాపల్లిలో మంగళవారం ఉదయం 10గంటలకు వైద్య శిబిరాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు చెప్పారు. అనంతరం పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గంగవరం మండలం జగ్గంపాలెంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ శ్రీమన్నారాయణ తెలిపారు. రాజవొమ్మంగి మండలంలోని శరభవరంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎల్.యాదగిరీశ్వరరావు చెప్పారు. కూనవరంలో మండలంలోని చూచిరేవుల గూడెం సచివాలయంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసినట్టు ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ చెప్పారు. 5న శ్రీరామపురంలో, 7న కొండ్రాజుపేటలో, 9న జగ్గవరంలో, 10న పోచవరంలో, 12న వెంకటాయపాలెంలో, 13న రేగులపాడులో, 17న పెదార్కూరులో, 18న కూనవరంలో, 19న కరకగూడెంలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.



స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ సుమిత్‌కుమార్, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

రోడ్డు పనుల పరిశీలన

చింతపల్లిరూరల్: గొందిపాకలు పంచాయతీ సమగిరి గ్రామంలో అరకు ఎంపీ నిధులు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న రోడ్ల పనులను, కొత్తపాలెం పంచాయతీ కడశిల్పిలో బోరు నిర్మాణ పనులను ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి మండలంలో పలు చోట్ల బోర్లు, సీసీ రోడ్లు ,కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ గోపినాయక్‌శారద, ఎంపీటీసీ మోహన్‌రావు, బోయిన సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కురుసా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు

ఘనంగా గణేష్ నిమజ్జనాలు

సాక్షి, పాడేరు/హుకుంపేట/జి.మాడుగుల: పాడేరులోని లోచలిపుట్టులో కొలువుదీరిన వినాయక విగ్రహాన్ని భారీ ఊరేగింపు నడుమ ఊరేగించారు. అనంతగిరి సమీపంలోని గెడ్డలో నిమజ్జనం చేశారు. హుకుంపేట మండల కేంద్రంలోని మోదకొండమ్మ కాలనీ, కామయ్యపేట జంక్షన్‌తో పాటు జి.మాడుగుల మండలంలోని ఎం.నిట్టపుట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకునికి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. థింసా నృత్యాలతో విగ్రహాలను ఘనంగా ఊరేగించారు.



జి.మాడుగులలోని ఊరేగింపులో గ్రామస్తులు



పాడేరులో గణనాథుని ఊరేగింపు

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

సీతమ్మధార: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను ఫోర్త్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాలిలా.. అల్లూరి సీతారామరాజు జిల్లా, పెడబయలు మండలం, బండపల్లి గ్రామానికి చెందిన జంపరంగి శంకరరావు, శ్రీమంజునాథ, అనకాపల్లి జిల్లా కొత్తకోటకు చెందిన కె.గణేష్ కలిసి నగరానికి గంజాయి తరలిస్తున్నారు. కైలాసపురం రోడ్డులో అనుమానస్పదంగా వారు కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. గంజాయి ఉన్నట్లు తేలింది. ముగ్గురిని అరెస్ట్ చేసి 10 కిలోల గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లు, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వెంకటరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘాట్‌రోడ్డులో టిప్పర్ బోల్తా

గూడెంకొత్తవీధి: సాగుల గ్రామంలో ఘాట్‌రోడ్డులో సోమవారం క్రషర్(బూడిద)తో వెళ్తున్న టిప్పర్ బోల్తా పడింది. మండంలోని లక్కవరంలో రోడ్డు నిర్మాణం కోసం నర్సీపట్నం నుంచి టిప్పర్ ద్వారా బూడిదను తరలి స్తున్నారు. ఈ నేపథ్యంలో ఘాట్‌రోడ్డులో అదుపుతప్పడంతో టిప్పర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.